

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శనివారం 7 జూన్ 2025

పేజీలు 9



## కన్నుల పండుగగా గోవిందరాజస్వామి గరుడసేవ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాల్లో ఐదవ రోజైన శుక్రవారం రాత్రి విశేషమైన గరుడ వాహనసేవ వైభవంగా సాగింది. రాత్రి 7గంటల నుండి 10 గంటల వరకు తనకు ప్రీతిపాత్రమైన గరుడవాహనంపై స్వామివారు ఆలయ నాలుగు మాడవీధులలో ఊరేగి భక్తులను అనుగ్రహించారు. స్వామివారి బ్రహ్మోత్సవాలలో గరుడ వాహనోత్సవం అతి ముఖ్యమైనది. గరుడ వాహనంపై ఉన్న స్వామి వారిని దర్శిస్తే మోక్షం కరతలామలకమని భక్తుల నమ్మకం. వేదాలు, ఆచార్యులు గరుడుడిని వేదస్వరూపుడిగా పేర్కొన్నారు. గరుత్మంతుని రెక్కలు వేదం నిత్యత్వానికి, అపౌరుషేయత్వానికి ప్రతీకలని స్తుతించారు. గరుడుని సేవాదృక్పథం, మాతృభక్తి, ప్రభుభక్తి, సత్యనిష్ఠ,

మిగతా 8లో

# అధికారుల జాడ చెప్పేవారేరీ..?

**అధికారులు తక్కువ... బాధితులు ఎక్కువ**

**తహసిల్దార్ కార్యాలయం వద్ద బాధితుల పడిగాపులు**

**ధ్రువపత్రాల కోసం పాట్లు**





**వి.కోట, మేజర్‌న్యూస్:** వి.కోట తహసీల్దార్ కార్యాలయం వద్ద వివిధ సేవల కోసం ప్రజలు పడిగాపులు పడుతు న్నారు. కార్యాలయం ఎదుట కూర్చుని అధికారుల కోసం ఎదురు చూస్తున్నారు. గతంలో రెగ్యులర్ తాసిల్దార్ ఉండేవారు. అకస్మాత్తుగా డిప్యూటేషన్‌పై చిత్తూర్‌కి వేశారు. మరో తహసీల్దార్ వి.కోటకు కేటాయించారు. అధికారి ఎప్పుడొస్తారో... ఎప్పుడు పోతారు.. చెప్పే దిక్కు లేదు.. ఒక వేళ వచ్చిన వారానికి మూడు రోజులు ఎప్పుడో మధ్యాహ్నం ఓ గంట సమయం కార్యాలయంలో కూర్చొని వెళ్లి పోతున్నట్లు ప్రజలు చెబుతున్నారు. అంతే కాకుండా డిప్యూటీ తహసీల్దార్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ విమా నాయ శాఖ సంబంధించిన భూముల సేకరణ పనుల నిమిత్తం రామకుప్పం మండలానికి విధులు కేటాయించారు. జూనియర్ అసిస్టెంట్‌లను కుప్పానికి బదిలీ చేశా రు. దీంతో ఆ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. దీంతో కుల, ఆదాయ, పుట్టిన తేదీ, కుటుంబ

మిగతా 2లో

### ప్రశాంత వాతావరణంలో

# డీఎస్సీ పరీక్షలు ప్రారంభం

**అన్నమాచార్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్‌లో ఏర్పాటు చేసిన డీఎస్సీ పరీక్ష కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** శుక్రవారం తిరుపతి పట్టణంలోని అన్నమాచార్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ వెంకటాపురం నందు ఉదయం 9. 30 గంటలకు ప్రారంభమైన డీఎస్సీ పరీక్షల నిర్వహణ సరళిని, పరీక్ష కేంద్రాలలో ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్. జిల్లాలో డీఎస్సీ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని పరీక్ష కేంద్రాల వద్ద వైద్యశిబిరం, తాగునీరు, మౌలిక సదుపాయాలు ఏర్పాటులను పరిశీలించి పలు సూచనలు చేశారు. వేసవి ఎండల దృష్ట్యా డీఎస్సీ పరీక్షలు రాసే అభ్యర్థులు ఎటువంటి అస్వస్థకు గురి కాకుండా తక్షణం వైద్య సేవలు అందించేందుకు ఓఆర్ఎస్, అత్యవసర మందులు అందుబాటులో ఉండాలని సూచించారు. ఎలాంటి మాల్ ప్రాక్టీస్‌కు తావు లేకుండా పగడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని పరీక్షల నిర్వహణ సిబ్బందికి జిల్లా కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖాధికారి కె వి యన్ కుమార్ ఉన్నారు.



# ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర అమలుకు చర్యలు

**పక్వానికి వచ్చిన మామిడి కాయలను మాత్రమే ప్రాసెసింగ్ కంపెనీలకు పంపండి**

**మండల స్థాయిలో తహసిల్దార్లు, వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు ప్రాసెసింగ్ కంపెనీల పరిస్థితిని పర్యవేక్షించండి**

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** తోతాపురి మామిడికి మద్దతు ధరను రూ.12 వేలుగా ప్రభుత్వం ప్రకటించిందని, దీనిని పూర్తి స్థాయిలో అమలుకు చర్యలు చేపట్టడంలో భాగంగా ప్రాసెసింగ్ కంపెనీలకు మామిడి సరఫరాపై పర్యవేక్షణ అవసరమని కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా సచి వాలయం లోని సమావేశపు మందిరం నుండి జిల్లా కలెక్టర్ జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరితో కలసి తోతాపురి మామిడిని ప్రాసెసింగ్ కంపెనీలకు తరలింపులో భాగంగా కంపెనీల వద్ద తీసుకోవలసిన

మిగతా 2లో





## అధికారుల జాడ చెప్పేవారేరీ..?

(మొదటిపేజీ తరువాయి)



సభ్యులు, రెవెన్యూ అధికారుల్లో చేర్పులు, మార్పులు తదితర సేవలు కోసం ప్రజలు తహసీల్దార్ కార్యాలయం వద్ద పడిగాపులు పడుతున్నారు. ఏ అధికారి ఎప్పుడొస్తారు అంటూ ఎదురు చూస్తున్నారు. నెలరోజులుగా ప్రజలు నానా అగసాట్లు పడుతున్నారు. రెవెన్యూ సేవలు అందుకోలేక పోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ప్రజలు వాపోతున్నారు. ఉన్నతాధికారులు వి.కోట మండలంపై దృష్టి పెట్టి రెగ్యులర్ తాసిల్దార్, ఇతర అధికారులను కేటాయించి రెవెన్యూ సేవలు సకాలంలో ప్రజలకు అందేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## తుంబకుప్పం రహదారి ఆక్రమణలో ఎట్టకేలకు సాగిన సర్వే

### పోలీసుల సమక్షంలో సర్వే చేసిన మండల సర్వేయర్ లావణ్య

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** బంగారుపాళ్యం మండల పరిధిలోని తుంబకుప్పం గ్రామపంచాయతీలో ప్రధాన రహదారి ఆక్రమణల విషయంలో వాయిదా పడుతూ వస్తున్న సర్వే ఎట్టకేలకు శుక్రవారం పోలీసుల సమక్షంలో మండల సర్వేయర్ లావణ్య పూర్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రహదారుల ఆక్రమణలపై ఫిర్యాదు మేరకు 313 సర్వేనెంబర్ గల భూమి హద్దుల విషయమై గతంలో సర్వే చేయడానికి అధికారులు పలుమార్లు ప్రయత్నించినప్పటికీ కూడా ఆక్రమణదారులు అడ్డుకుంటూ వస్తూ ఉండటంతో సర్వే వాయిదా పట్టు వచ్చింది. చివరకు ఆర్డిఓ ఆదేశాల మేరకు బంగారుపాళ్యం పోలీసుల సమక్షంలో సర్వే పూర్తి చేసినట్లు మండల సర్వేయర్ లావణ్య తెలిపారు. తదుపరి సర్వే రిపోర్టులను గౌరవ ఆర్డిఓ కు పంపుతామని తెలిపారు.



## భానుచరణ్ రెడ్డికి ముఖ్యమంత్రి ఘనంగా సన్మానం

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ జేఈఈ అడ్వాన్స్ ఫలితలులో శ్రీకాళహస్తి మండలం గుంటకిందపల్లి గ్రామానికి చెందిన మాండవ్యపురం జయ భారత్ రెడ్డి, సురేఖ దంపతులు కుమారుడు మాండవ్య పురం భానుచరణ్ రెడ్డికి ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంకులులో 51 సాధించినందుకు శుక్రవారం విజయవాడలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నివాసంలో భానుచరణ్ రెడ్డినీ అభినందించారు. రాబోయే 10 సంవత్సరాల్లో క్వాంటం కంప్యూటర్స్ డెవలప్ చేయమని తెలియజేశారు.



## ఈనెల 10 వరకు ఏపి సేవలు నిలుపుదల

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ సూచనలు మేరకుగ్రామ/వార్డు సచివాలయ శాఖ నిర్వహిస్తున్నఏపీ సేవ పోర్టల్‌ను మైక్రో స్పాట్ నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డేటాసెంటర్‌కి తరలింపు (మైగ్రేషన్)చేపడుతుంది. ఈ పనులు నిర్వహణ నిమిత్తం 7వ తేదీ నుండి 10వతేదీ వరకుఏపీ సేవపోర్టల్ ద్వారా అందించుసేవలను నిలుపుదల చేయడమైనదిఅని ఎంపీడీవో శేఖర్ తెలిపారు. ఈ కారణంగా ఆదాయ ధ్రువీకరణ పత్రము, సమగ్ర ధ్రువీకరణ పత్రము, భూమి మ్యూటిషన్లు, రేషన్/రైస్ కార్డులు, ఇల్లుస్థల పట్టాలు, వృద్ధాప్య ధ్రువీకరణ పత్రాలు, వివాహ ధ్రువీకరణ పత్రం, రెవెన్యూ వాటర్ టాక్స్, పట్టణపరిపాలన సంబంధిత సేవలు, మత్స్య శాఖ సేవలుపై సేవలు మినహామిగిలిన ఇతరప్రభుత్వ సేవలుమీసేవ కేంద్రంలో అందుబాటులో ఉంటాయని ఎంపీడీఓ శేఖర్ తెలిపారు. ఈ అంతరాయానికి చింతిస్తుఈ విషయంలోప్రజలందరూ ప్రభుత్వానికిసహకరించవలసిందిగా కోరారు.

## శివయ్య సేవలో దేవాంగ సంఘం నేతలు

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి జ్ఞాన ప్రసూనాంబసమేత స్వామి అమ్మవార్ల దర్శనం కొరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర దేవాంగ యువజన విభాగం అధ్యక్షులు పులి రామచంద్రయ్య ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు నక్కిన చిన వెంకటరాయుడు. రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు వూటుకూరి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి. ఆల్ ఇండియా వివర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు బండారు ఆనంద్ ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ బల్ల వెంకట రమణ. గౌరవ సలహాదారులు కర్ర రవి. మెట్ల విఠల్ రావు, కార్యదర్శి అల్లంకి నాగేశ్వరావు , అధికార ప్రతినిధి చరంతు వెంకట సుబ్బయ్య, గుత్తి కోట నాగేశ్వరావు లు శుక్రవారం శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.



## ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర అమలుకు చర్యలు

(మొదటిపేజీ తరువాయి)



చర్యలపై రెవెన్యూ, వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తోతాపురి మామిడి రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తూ మద్ధతు ధర ప్రకటించడం జరిగిందని, దీనిని పూర్తి స్థాయిలో రైతులకు మేలు జరిగేలా చేయడంలో జిల్లా యంత్రాంగం, రెవెన్యూ, వ్యవసాయ, ఉద్యాన, పోలీస్ శాఖల సమన్వయంతో ముందుకు వెళ్ళడం ద్వారా సత్ఫలితాలు ఉంటాయన్నారు. ఇందుకు ప్రధానంగా ఒక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్ళడం లో భాగంగా ఇతర రాష్ట్రాలు తమిళనాడు, కర్ణాటక నుండి ప్రాసెసింగ్ కంపెనీ లకు మామిడి సరఫరా కాకుండా చెక్ పోస్ట్ ల వద్ద నిఘా పెంచాలన్నారు. మండల స్థాయిలో ఎం ఆర్ ఓ, వ్యవసాయ అధికారి, ఉద్యాన శాఖ అధికారి వారి పరిధిలో గల ప్రాసెసింగ్ కంపెనీ ల వద్ద రోజుకు మూడు షిఫ్ట్ లలో విధులు నిర్వర్తించేలా వి ఆర్ ఓ, ఉద్యాన, వ్యవసాయ అసిస్టెంట్ లతో కలసి ఒక బృందంగా మూడు బృందాలను సిద్ధం చేసుకోవాలని వీరితో పాటు రోజులో ఒకసారి అయిన మండల స్థాయి అధికారులు, ప్రాసెసింగ్ కంపెనీల వద్దకు వెళ్ళి వాస్తవ పరిస్థితులను అంచనా వేయాలన్నారు. విధుల్లో ఉన్న వారు ప్రాసెసింగ్ కంపెనీకి తోతాపురి మామిడిని అందించిన రైతుల వారీ వివరాలు వారి ఆధార్, బ్యాంక్ ఖాతా, ఫోన్ నెంబర్ వివరాలను పూర్తిగా నమోదు చేసుకోవాలన్నారు. ట్రేడర్లు, ఎఫ్ టి ఓ కలెక్షన్ సెంటర్ లు, ర్యాంప్ లు, మండీలు వద్ద నుండి రైతులు వచ్చినప్పటికీ వారి వివరాలను కూడా నమోదు చేయాలని తెలిపారు. మామిడి ధర నిలకడగా ఉంటుందని, పక్వానికి వచ్చిన కాయలను మాత్రమే కోసి ప్రాసెసింగ్ కంపెనీ లకు తరలించాలనే విషయం పై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని, ఈ విషయంలో క్షేత్ర స్థాయిలో వ్యవసాయ, ఉద్యాన శాఖల అసిస్టెంట్లు విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. దీనితో పాటు వారి పరిధిలో ఉన్న తోతాపురి రకం మామిడి పంట దిగుబడి, ఏ రోజు ఎన్ని టన్నులు కోత కోయడం జరుగుతుందనే అంశాన్ని పూర్తిగా అంచనా వేసిన పక్షంలో రైతులను ఏ ప్రాసెసింగ్ కంపెనీ ల కు పంపాలనే విషయాన్ని అధికారులు నిర్ధారించుకునేందుకు అవకాశం ఉంటుందని, ఈ దిశగా కూడా అధికారులుపని చేయాలని వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. ఈ మామిడి సీజన్ లో ప్రభుత్వం ప్రకటించిన మద్ధతు ధరలో రైతుకు ఎంతో మేలు జరుగుతుందని, ఈనెల రోజులు రెవెన్యూ, ఉద్యాన, వ్యవసాయ శాఖలు సమన్వయంతో పని చేయడం ద్వారా రైతులకు మరింత మేలు చేసేందుకు అవకాశం ఉంటుందని, ఈ దిశగా పని చేయాలని అధికారులను ఆదేశించారు. ర్యాంప్ లు,మండీలలో తూనీకలు, కొలతల అధికారుల ద్వారా తూకాలను పర్యవేక్షించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి మురళికృష్ణ,చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల ఉద్యాన శాఖ అధికారులు, మధుసూదన్ రెడ్డి, దశరథ రామి రెడ్డి, రవిచంద్ర బాబు, డిఎస్ఓ శంకరన్, మార్కెటింగ్ ఏడి పరమేశ్వరన్, తూనీకలు, కొలతలు శాఖ ఏడి స్వామి, పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) పరీక్షకు పగడ్బందీగా ఏర్పాట్లు

### జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రేపు జరగనున్న యూపీఎస్సీ ఇంజనీరింగ్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) పరీక్ష, 2025 నిర్వహణ కు పగడ్బందీగా ఏర్పాట్లు చేయడమైనదని జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు తెలియజేసారు. జిల్లాలో మొత్తము 2 పరీక్ష కేంద్రాలలో 791 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. %ఖూాజ%- ఇంజనీరింగ్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) పరీక్ష, 2025 పరీక్షల నిర్వహణకు సంబంధించిన లైసన్ అధికారులు మరియు సంభందిత అదికారులతో శుక్రవారం మధ్యాహ్నము కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు సమీక్ష సమావేశము నిర్వహించారు.

యూపీఎస్సీ ఇంజనీరింగ్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) పరీక్ష, 2025 పరీక్షలు పేపర్ -1 ఉ. 09:30 గంటల నుంచి ఉ. 11:30 గంటల వరకు, పేపర్ -2 మ. 2.00 గం.ల నుండి సాయంత్రం 05.00 గం. ల వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ప్రతి ఒక్క అభ్యర్థి తప్పని సరిగా గుర్తింపు కార్డు తెచ్చుకోవాలని లేనిచో పరీక్ష కేంద్రానికి అనుమతించబోమని సూచించారు. పరీక్షా కేంద్రాలలోకి మొబైల్ ఫోన్, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఎలక్ట్రానిక్ వాచ్‌లు, వైర్లెస్ హెడ్ సెట్స్, తదితర ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతి ఉండదని, పరీక్షా కేంద్రాల వద్ద పోలిస్ బందోబస్తు ఏర్పాటు, ఆర్టీసి బస్సు సౌకర్యం, విద్యుత్ అంతరాయం లేకుండా సంబందిత శాఖల అధికారులు చూడాలని, తాగు నీరు, టాయిలెట్స్ సక్రమంగా ఉండాలని, అభ్యర్థుల సౌకర్యార్థం సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్టిసి వారు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.



**పరీక్షా కేంద్రముల వివరాలు:**

1. ఎస్‌జీఎస్ ఆర్ట్స్ కాలేజ్, లక్ష్మీపురం సర్కిల్ దగ్గర, తిరుచానూరు రోడ్, తిరుపతి
2. శ్రీ పద్మావతి బాలికల ఉన్నత పాఠశాల, టిటిడి, వెస్ట్ చర్చి రోడ్డు, బాలాజీ కాలనీ, తిరుపతి.

ఈ కార్యక్రమంలో యూపీఎస్సీ అబ్జర్వర్ న్యూఢిల్లీ కిరణ్ కర్లా అరోరా, డిప్యూటీ సెక్రటరీ సంబందిత అధికారులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యేలు

**పలమనేరు మేజర్‌న్యూస్:** పూతలపట్టు నియోజకవర్గం తవణంపల్లి మండలం సరకల్లు పంచాయతీ కేంద్రంలో పలు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న పలమనేరు, పూతలపట్టు శాసన సభ్యులు ఎన్.అమర నాథ రెడ్డి, మురళీమోహన్ సరకల్లు గ్రామంలో మహిళా సమావేశ భవనము, మహా కాళికా దేవి దేవాలయం, విజయ గణపతి ఆలయంలతో పాటు సిసి రోడ్లను వారు ప్రారంభించారు. అదేవిధంగా ముట్టుకూరు గ్రామంలో జరిగిన సీతారాముల వారి దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇలా ఉండగా తమ గ్రామాలకు చేరుకున్న ఎమ్మెల్యేలకు మహిళలు హారతులతో ఆహ్వానించగా గ్రామస్థులు అడుగడుగునా ఘనస్వాగతం తెలియజేసి పుష్పగుచ్ఛాలు, పూల మాలలు వేసి దుస్సాలువలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆలయాల్లో జరిగిన పూజా కార్యక్రమాల్లో వారు పాల్గొని పూజలు నిర్వహించారు. మరోవైపు సరకల్లు గ్రామంలో వ్యవసాయ శాఖా ఆధ్వర్యంలో రైతులకు వేరుశెనగ విత్తన కాయల పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో పూతలపట్టు నియోజకవర్గ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## 10న సర్వసభ్య సమావేశం

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మండల సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం నిర్వహించ నున్నట్టు అధికారులు తెలిపారు. ఈనెల 10వ తేదీ ఉదయం 10:30 గంటలకు కుప్పం పట్టణంలోని మండల అభివృద్ధి కార్యాలయ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించను న్నామన్నారు. ఈ సమావేశానికి నియోజకవర్గ, మండల ప్రాదేశిక సభ్యులు, అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు తప్పకుండా హాజరు కావాలన్నారు. అలాగే వివిధ ప్రభుత్వ శాఖల కు సంబందించిన అధికారులు తమ పరిధిలో జరిగిన ప్రగతి నివేదికలతో హాజరు కావాలన్నారు.

## బోరు మోటారును ప్రారంభించిన ప్రభుత్వ విప్

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వెదురుకుప్పం మండలం పచ్చికాపలం మహాభారతం ఆలయం వద్ద జిల్లా పరిషత్ నిధులతో నూతనంగా వేసిన బోరు మోటారును గంగాధర నెల్లూరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డాక్టర్ వి ఎం థామస్ ప్రారంభించారు. ప్రజలు ఎదుర్కొంటున్న దాహార్తిని ఎమ్మెల్యే తీర్చడంతో పలువురు ఎమ్మెల్యేను అభినందించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ స్కూళ్లల్లో 50 శాతం రాయితీ కల్పించండి

### ఏపీయూడబ్ల్యూజే నేతలకు కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ హామీ

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా జర్నలిస్టులు కుటుంబాలు పిల్లలకు ప్రైవేట్ కాలేజీ. కాన్వెంట్. ఎయిడెడ్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలో చదువుతున్న జర్నలిస్టులు పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ కల్పించాలని తిరుపతి జిల్లా ఏపీడబ్ల్యూజే నాయకులు తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్‌ని శుక్రవారం కలవడం జరిగింది. సందర్భంగా ప్రతి సంవత్సరం గవర్నమెంట్ జీవో ప్రకారం ఫీజులో రాయితీ కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఏపీయూడబ్ల్యూజే తిరుపతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎం.ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి పి నరేంద్ర ఆధ్వర్యంలో కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ విషయమై వెంటనే స్పందించిన కలెక్టర్ ప్రొసీడింగ్స్ జారీ చేయాలని డీఈఓ, ఆర్ఐఓలకు ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్‌కి ఏపీయూడబ్ల్యూజే తిరుపతి జిల్లా కమిటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే స్టేట్ కౌన్సిల్ మెంబర్ వై కోటేశ్వరబాబు, జిల్లా సహాయ కార్యదర్శి తారక, జర్నలిస్టులు సురేష్, సూర్య దినపత్రిక శ్రీకాళహస్తి డివిజన్ ఇంచార్జ్ విసి వెంకటయ్య, విశాలాంధ్ర పత్రిక రిపోర్టర్ పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**పలమనేరు మేజర్‌న్యూస్:** పలమనేరు డిపోలో ఆర్టీసీ కాంట్రాక్టు కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి. పీఎఫ్ ఈ.ఎస్.ఐ సౌకర్యం, టెండర్ ప్రకారం జీతాలు, పండగలకు సెలవులు, మెటర్నటీతో కూడిన సెలవులు, కనీస వేతనం రూ.26వేలు, జాబ్ సెక్యూరిటీ కల్పించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు గిరిధర్ గుప్తా కార్మికులతో కలసి డిపో మేనేజర్ స్వామికి వినతి పత్రం అందించారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించిన డిపో మేనేజరు త్వరలో సమస్య పరిష్కారం చేస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శారదమ్మ బుజ్జమ్మ గాయత్రి పాల్గొన్నారు.



# మాంబట్టులో ఈప్యాక్ ప్లాంట్ ప్రారంభం

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తడ సమీప మాంబట్టులో శాండ్‌విచ్ ప్యానల్ తయారీ ప్లాంట్‌ను ఈప్యాక్ ప్రీఫ్యాబ్ టెక్నాలజీస్ లిమిటెడ్ ఎండీ, సీఈఓ సంజయ్ సింఘానియా బుధవారం ప్రారంభించారు. పారిశ్రామిక మౌలిక సదుపాయాల అవసరాలను తీర్చడంలో కీలకంగా నిలిచే ఈ ప్లాంట్ ద్వారా దేశంలో శాండ్‌విచ్ ప్యానల్స్‌కు పెరుగుతున్న డిమాండ్‌ను సమర్థవంతంగా అందించగలమన్నారు. కోల్డ్ స్టోరేజ్, ఫుడ్ ప్రాసెసింగ్, క్లీన్‌రూమ్స్, వేర్‌హౌసింగ్ రంగాల్లో శాండ్‌విచ్ ప్యానల్స్ వాడకాన్ని దృష్టిలో ఉంచుకుని, అధునాతన సాంకేతికతతో ఈ ప్లాంట్‌ను రూపొందించామన్నారు. ఈ ప్లాంట్ 2.83 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉండగా, ఇందులో 1.49 లక్షల చదరపు అడుగుల నిర్మిత ప్రాంతం ఉంది. సంవత్సరానికి 8 లక్షల చదరపు మీటర్ల శాండ్‌విచ్ ప్యానల్స్ తయారీ సామర్థ్యాన్ని కలిగి ఉందని, దీంతో సంస్థ మొత్తం ఉత్పత్తి సామర్థ్యం 13.10 లక్షల చదరపుమీటర్లకు చేరిందన్నారు. పూర్తిగా ఆటోమేటెడ్ కంటిన్యూయస్ ప్రొడక్షన్ లైన్‌ను ఏర్పాటు చేయగా, పీయూఆర్, పీఐఆర్, రాక్‌వూల్ ప్యానల్స్‌ను రూపొందించే సామర్థ్యం ఉంది. ఇది అధిక నాణ్యతతో పాటు ముడిసరకుల వృథా తగ్గిస్తుందన్నారు ఈ ప్లాంట్ నిర్మాణానికి రూ.56 కోట్ల పెట్టుబడి జరిగినట్టు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ చట్టాలకు అనుగుణంగా, తక్కువ విద్యుత్ వినియోగంతో అధిక నాణ్యత గల ఉత్పత్తులను చేయగల సామర్థ్యం దీని ప్రత్యేకతగా చెప్పారు. ఈప్యాక్ ప్రీఫ్యాబ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నిఖిల్ బోత్రా మాట్లాడుతూ ఈప్లాంట్ ప్రారంభం సంస్థ దూరదృష్టికి అనుగుణంగా టెక్నాలజీ ఆధారిత నిర్మాణ పరిష్కా రాల దిశగా ముందడుగని వ్యాఖ్యానించారు. స్పీడ్, స్కేలబిలిటీ, సస్టైనబిలిటీ అనే విలువలకు అనుగుణంగా ఇది రూపుదిద్దుకున్నదని చెప్పారు. ఈ ప్లాంట్ ద్వారా దక్షిణాది మార్కెట్లకు వేగంగా, నాణ్యమైన సేవలు అందించడం సాధ్యమవుతుందన్నారు. ప్రాంతీయంగా 600 మందికి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈప్యాక్ సంస్థకు 'గోల్డెన్ బుక్ ఆఫ్ రికార్డ్స్' నుంచి ప్రత్యేక గుర్తింపు లభించిందని, ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ పార్క్‌లో 1.50లక్షల చదరపు అడుగుల పరిశ్రమ భవనాన్ని అత్యల్ప సమయంలో నిర్మించి రికార్డు నెలకొల్పినట్టు వెల్లడించారు. శాండ్‌విచ్ ప్యానల్స్‌తోపాటు ప్రీఫ్యాబ్రికేటెడ్ షెడ్లు, మాడ్యులర్ కిచెన్లు, క్లీన్‌రూమ్స్, శీతల గిడ్డంగులు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు అవసరమైన నిర్మాణ పరిష్కారాలను అందిస్తున్న ఈ సంస్థ, దేశ నిర్మాణ రంగాన్ని పర్యావరణహితంగా, టెక్నాలజీ ఆధారంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నదని తెలిపారు.



## జమీన్ కొత్తపాలెం సచివాలయం ఎంపీడీఓ తనిఖీ

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసులు వాకాడు మండలం జమీన్ కొత్తపాలెం సచివాలయాన్ని తనిఖీచేశారు. సచివాలయానికి సంబంధించిన సమస్యల్ని అడిగి తెలుసుకోవడం జరిగింది. పలు రికార్డులు తనిఖీ చేశారు. సచివాలయానికి సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే మండల కార్యాలయంలో తెలపవలసిందిగా సంబంధిత పంచాయతీ కార్యదర్శికి సూచించారు. ప్రజల పట్ల ఎలాంటి అలసత్వం లేకుండా సచివాలయానికి వచ్చే ప్రతి ఒక్కరికి మర్యాదపూర్వకంగా వారి సమస్యలను తీర్చేలా నిబద్ధతతో కూడిన విధులు నిర్వర్తించాల్సిందిగా ఎంపీడీవో సచివాలయ సిబ్బందికి సూచించడం జరిగినది. ప్రభుత్వం చేపడుతున్నటువంటి ప్రతి సర్వేలను జాగ్రత్తగా సకాలంలో పూర్తిచేసి మండలాన్ని ప్రథమ పదంలో నడిపించవలసినదిగా సిబ్బందికి తెలియజేశారు. తప్పకుండా హాజరు వేయవలసిందిగా ఏమైనా కారణాల చేత బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడినప్పుడు మూమెంట్ రిజిస్టర్లో నమోదు చేసి వెళ్లవలసిందిగా సిబ్బందికి తెలియజేయడం జరిగినది. ఈ తనిఖీల్లో డిప్యూటీ ఎంపీడీవో ఉమామహేశ్వర రావు, గ్రామ సర్పంచ్ కిరణ్ కుమార్ రెడ్డి, కార్యదర్శి రమేష్, వెల్ఫేర్ సహాయకులు ప్రమీల పాల్గొనడం జరిగింది.



## సమస్యలను వెంటనే పరిష్కరించాలి -ఎమ్మెల్యే

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని గంగాధర నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఆళ్ళమడుగు గ్రామ సచివాలయంలో ఎమ్మెల్యే చే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో ప్రజల నుంచి ఎదురవుతున్న సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని సూచించారు. ప్రజల నుండి వినతులను ఎమ్మెల్యే స్వీకరించారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారం కోసం అధిక ప్రాధాన్యం : ఎమ్మెల్యే

**గూడూరు, మేజర్‌న్యూస్:** ప్రజల సమస్యల పరిష్కారం కోసం అధికారులు మొదటి ప్రాధన్యాం ఇవ్వాలని ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం ఉదయం పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో గ్రీవెన్స్ డేలో పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించి అధికారులకు అందించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకువాలని కోరారు. ప్రధానంగా నియోజకవర్గ పరిధిలోని రెవెన్యూ అధికారులు భూ సమస్యలపై వచ్చే సమస్యలపై ఖచ్చితమైన సమాచారం ఇవ్వాలన్నారు. గృహ నిర్మాణశాఖలో 2019-24 మధ్య మంజూరై అసంపూర్తిగా ఉన్న ఇళ్లకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే బిసి, ఎస్‌సి కుటుంబాలకు 50వేల రూపాయలు, ఎస్‌టిలకు 75వేల రూపాయలు చొప్పున అందిస్తున్నట్లు తెలిపారు. ఈ గృహాలను లబ్దిదారులే నిర్మించుకోవాలన్నారు.

**సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ...** అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకోవడానికి ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 2 లక్షల 61 వేల 272 రూపాయుల 6 చెక్కులను పంపిణీ చేశారు. గూడూరు పట్టణంకు మసీద్ వీధికి చెందిన ఆములూరు సునీత రూ.25541, అశోక్ నగర్‌కి చెందిన మనపాటి శ్రీనివాసులు రూ.32376, నరసింగరావుపేటకు చెందిన వెంపులూరు పెంచలమ్మ రూ.27041, భీమవరం రామరావు రూ.64276 చిల్లకూరు మండలం చిల్లకూరు గ్రామానికి చెందిన ముప్పా వెంకటేశ్వర్లు రూ.45000, అన్నంబాక గ్రామానికి చెందిన ఎస్‌కె ముత్తుజా రూ.67038 లబ్ధిదారులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేశారు.



# శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్ఠాపన-కుంభాభిషేక

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి పంచాయితీ పరిదిలో కొత్తపేట దాగరవీధిలో నూతనముగా నిర్మించిన ఆలయము నందు సీతరాముల విగ్రహ ప్రతిష్ఠాపన- కుంభాభిషేక మహోత్సవం శుక్రవారం నిర్వహించారు. ఇందులో భాగంగా బుధవారం సాయంత్రం అఘోత్తర శత దేవతా పీఠము అర్చకులు బి.వి ద్వారకనాథ్ స్వామి బృందంచే సాయం కాలం పూజ, జలాధివాసము, క్షీరాధివాసము, స్నపనము, యంత్ర న్యాసము, గర్త న్యాసము, రత్న న్యాసము, గోపూజ, యంత్రప్రతిష్ఠ, నేత్రోన్మీలనము, నైవేద్యము, హారతి, మంత్ర పుష్టములు, తీర్థప్రసాదములు, ప్రతిష్ఠా దేవత మూర్తుల గ్రామోత్సవము, ధ్యానాది, శయ్యాధివాసములు నిర్వహించిరి. శుక్రవారం ఉదయం 5.00 గం" లకు ప్రభాత సేవ, ప్రాతః కాల పూజ, దీక్షాహెూమము, అంగ ప్రత్యంగ హెూమము, షణ్ణవతీ కళాన్యాసము, నాడీ సంధానము. ప్రాణప్రతిష్ఠ, జయాది పూర్ణాహుతి హెూమములు, కుంభోద్వాసనము, మహాకుంభాభిషేకము, ప్రథ మార్చన, నైవేద్యము, మహామంగళ నీరాజనము, మంత్ర పుష్పము, మహాథాశీర్వచనము, తీర్థప్రసాదములు,స్వామివారి అన్న ప్రసాద వితరణ గావించిరి. అనంతరం 11 గంటలకు సీతారాముల కళ్యాణ మహెూత్సవము, తదుపరి పట్టాభిషేకం నిర్వహించారు. ఈ కుంభాభిషేక మహోత్సవములో పాల్గొన్న ప్రజలకు దాసరవీధి సీతారాముల ఆలయ కమిటీ వారు తీర్థప్రసాద వితరణ చేసారు. శనివారము సాయంత్రం 5 -00 గం" లకుఉత్సవమూర్తులను గ్రామోత్సవం వసంతోత్సవము జరుగుననిఆలయ ఉత్సవ కమిటీ వారు తెలిపారు.






## నగరంలో ఫుట్ పాత్‌లపై షాపులు, బండ్లు తొలగించండి : కమిషనర్

తిరుపతిబ్యూరో ,మేజర్ న్యూస్: తిరుపతి నగరంలోని ఫుట్ పాత్ లపై అడ్డదిడ్డంగా ఏర్పాటు చేసిన షాపులను, బండ్లను తొలగించి పాదచారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం నగరంలోని 36 వ వార్డులోని గిరిపురం, రాజన్న పార్కు రామచంద్ర పుష్కరిణీ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని పలు ప్రాంతాల్లో పాదచారులకు ఇబ్బందికరంగా ఫుట్ పాత్‌లపై దుకాణాలు, బండ్లు పెట్టి వ్యాపారాలు చేయడంతో పాదచారులకు ఇబ్బందికరంగా మారిందనే పిర్యాదులు ఎక్కువయ్యాయని అన్నారు. ప్లానింగ్ అధికారులు నగరంలోని ఫుట్ పాత్ లపై ఉన్న షాపులను, బండ్లను తొలగించాలని అన్నారు. ఎవరైనా ఫుట్ పాత్ లు ఆక్రమించి షాపులు పెడితే అపరాధ రుసుములు విధించాలని అధికారులను ఆదేశించారు. రాజన్న పార్కులో పాడైన ఆట వస్తువులను మరమ్మత్తులు చేయాలని, పెయింటింగ్స్ వేయించి శుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట తుడా ఈ.ఈ. రవీంద్ర, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు వెంకట ప్రసాద్, మధు, శిల్ప, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య తదితరులు ఉన్నారు.

## త్యాగానికి, మతసామరస్యానికి ప్రతీక బక్రీద్ పండుగ : చిత్తూరు ఎస్పీ



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** త్యాగానికి, మతసామరస్యానికి ప్రతీక బక్రీద్ పండుగని చిత్తూరు ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు తెలిపారు.బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా, ప్రజలు సుఖ శాంతులతో ఈ పర్వదినాన్ని జరుపుకోనేటట్లు చిత్తూరు ఎస్పీ ఆదేశానుసారం జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడమైనది. ప్రత్యేకంగా గత కొన్ని రోజులుగా ముందస్తు భద్రత చర్యల భాగంగా మసీదుల వద్ద, ముస్లిం ప్రజలు నివసిస్తున్న ప్రదేశాల నందు మత పెద్దలతో పోలీసు అధికారులు సమావేశాలు జరుపుతూ బక్రీద్ పండుగ సందర్భముగా ఎలాంటి సమస్యలు రాకుండా ప్రార్ధన సమయములో ఇతర కార్యక్రమాలు జరుపునప్పుడు ప్రశాంతంగా జరుపుకోవాలని సూచిస్తూ విజ్ఞప్తి చేశారు. కావున ప్రజలు క్రింద కనబరిచిన విషయాలను గుర్తుంచుకొని జిల్లా నందు శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు వారికి సహకరించవలసినదిగా సూచించారు.పుకార్లను నమ్మవద్దు, అపోహాలు, వదంతులను నమ్మి చట్టవ్యతిరేక కార్యకలాపాలు చేయరాదని, ఎక్కడైనా ఏదైనా అసాంఘిక, అనైతిక కార్యక్రమాలు జరుగుతుంటే డయల్ 112 లేదా పోలీస్ వాట్స్యాప్ నెంబర్ 9440900005 కి తెలియజేయండి. ప్రజాశాంతి పెంపొందించటంలో పోలీసు వారికి సహకరించండి.

# మహా సంప్రోక్షణలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే థామస్

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని పెరుమాళ్ళపల్లి గ్రామంలో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో శుక్రవారం జరుగుతున్న మహా సంప్రోక్షణ కార్యక్రమాలలో గంగాధర నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ పాల్గొన్నారు. సంప్రోక్షణ మహా కుంభాభిషేకంలో ఎమ్మెల్యే పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ మర్యాదలతో కమిటీ సభ్యులు ఎమ్మెల్యే థామస్ ను ఘనంగా సన్మానించారు. టిడిపి మాజీ మండల అధ్యక్షుడు మోహన్ మురళి ఎమ్మెల్యే థామస్ ఆధ్వర్యంలో 10 వేల 116 రూపాయలు నగదును విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి, స్థానిక సర్పంచ్ శశికళ ఆనంద రెడ్డి, మాజీ సర్పంచ్ హనుమంతు రెడ్డి, వెంకటేష్, శ్రీనివాసులు, చంగల్ పండు రెడ్డి పాల్గొన్నారు.



## ప్రజా దర్బార్‌లో వచ్చిన వినతులను సకాలంలో పరిష్కరించాలి : చిత్తూరు కమిషనర్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే వారి కార్యాలయంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో భాగంగా ప్రజలు విన్నవించిన సమస్యలను సకాలంలో పరిష్కరించాలని కమిషనర్ పి నరసింహ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ కార్యాలయం ప్రజాదర్బార్ లో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతలు స్వీకరించారు. ప్రజల నుంచి అందిన వినతులపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. నీటి సరఫరా, పారిశుద్ధ్యం, వీధి దీపాల సమస్యలను రెండు రోజుల్లో పరిష్కరించాలన్నారు. మిగిలిన శాఖలకు సంబంధించిన సమస్యలను సంబంధిత అధికారులకు పంపించారు. వినతులను సంబంధిత శాఖల అధికారులు వేగంగా క్షేత్రస్థాయిలో విచారించి, పరిష్కరించి, నివేదికలు సమర్పించాలన్నారు. శుక్రవారం నాటి కార్యక్రమంలో మొత్తం 32 వినతులు అందాయి. కార్యక్రమంలో ఎంహెచ్వో డా.లోకేష్,ఎంఈ వెంకటరామి రెడ్డి, గుడిపాల తహశీల్దారు జయంతి, చిత్తూరు రూరల్ ఎంపీడీవో శ్రీనివాసులు, ఈడీటీ హిమగిరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.





## శ్రీ సీతారాముల దేవస్థానంలో మహా కుంభాభిషేకం

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** తవణంపల్లె మండలం, ముట్టుకూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతా రాముల వారి దేవస్థానం మహా కుంభాభిషేకం మహెూత్సవం శాస్త్రోక్తంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ ఇండస్ట్రీస్ అధినేత ఈశ్వర్ నాయుడు, ఎన్నారై కళ్యాణ్‌లకు హాజరయ్యారు. ముట్టుకూరు గ్రామంలోని సీతారాముల ఆలయం వద్దకు చేరుకున్న వీరికి ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలోని శ్రీ సీతా రాముల వారిని దర్శించి సీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. శ్రీ ఇండస్ట్రీ అదినేత ఈశ్వర్ నాయుడు, ఎన్నారై కళ్యాణ్ ముట్టుకూరు బుజ్జి నాయుడు, నరేష్ లకు ఘనంగా సత్కరించిన సర్పంచ్ బాబు, వాణిజ్య విభాగా అధ్యక్షుడు మాధవ నాయుడు, టీచర్ రఘు, ఆర్టిసి రవి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మామిడి రైతులకు అండగా కూటమి ప్రభుత్వం



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** తోతాపురి మామిడి రైతులకు ఒక టన్నుకు 12 వేలు రూపాయల గిట్టుబాటు ధర ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు కి టీడీపీ నాయకులు, రైతు సంఘం నాయకులు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధులు వెంకటిల సురేంద్ర కుమార్, సప్తగిరి ప్రసాద్, జిల్లా పార్టీ మాజీ ఉపాధ్యక్షులు చంద్రప్రకాష్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో తోతాపురి మామిడికి ధరలు లేక కొనేవారు లేక రైతులు ఆందోళనకు గురై దిక్కుతో అతని స్థితిలో ఉన్న సందర్భంలో చిత్తూరు పార్లమెంటు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాదరావు, చిత్తూరు జిల్లా లోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, తెలుగుదేశం జనసేన,బిజెపి పార్టీల ప్రజాప్రతితులు చొరవ తీసుకొని చిత్తూరు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఉమ్మడి జిల్లాల కలెక్టర్లతో మామిడి రైతులు, జిల్లాలోని గుజ్జు పరిశ్రమల యాజమాన్యాలతో సమావేశాలు ఏర్పాటు చేసి చర్చలు జరిపి తోతాపురి మామిడి రైతులకు మద్దతు ధర కల్పించుటకు రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కి వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు కి, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి జిల్లాలోని తోతాపురి మామిడి ధరల విషయంపై నివేదిక లు పంపడంతో జిల్లాలోని తోతాపురి మామిడికి గిట్టుబాటు ధర కల్పిస్తూ అధికారిక ప్రకటనకు ఆదేశాలు జారీ చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి, అధికారిక ప్రకటన చేసిన వ్యవసాయ శాఖ మంత్రి కి కృతజ్ఞతలు ధన్యవాదాలు తోతాపురి మామిడికి ఒక టన్నుకు 12 వేల రూపాయలను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు ప్రకటించారు. గుజ్జు పరిశ్రమల వారు ఒక టన్నుకు 8 వేల రూపాయలు చెల్లిస్తే, ప్రభుత్వం నుండి మరో 4 వేల రూపాయలు కలిపి తోతాపురి మామిడికి ఒక టన్నుకు 12 వేల రూపాయలు చెల్లించి మామిడి రైతుల ను ఆదుకోవాలని కూటమి ప్రభుత్వం ప్రకటించడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కూటమి ప్రభుత్వం రైతుల పక్షం : ఎమ్మెల్యే గురజాల

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడుతుందని, రైతులకు న్యాయం జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. శుక్రవారం సాయంత్రం స్థానిక ప్రజాప్రతినిధులు, తెదేపా నాయకులతో కలిసి చిత్తూరు కట్టమంచిలోని మామిడికాయలు యార్డును పరిశీలించారు. మామిడి కాయల దిగుబడి, జరుగుతున్న వ్యాపారం, రోజుకు ఎంత మామిడి యార్డుకు వస్తుందనే విషయాలపై రైతులు, వ్యాపారస్తులతో మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని అంశంపై చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్లతో కలిసి పల్ప్ పరిశ్రమల ప్రతినిధులు, రైతులతో సుదీర్ఘ చర్చలు జరిపి రైతులకు గిట్టుబాటు ధర అయ్యేలా ప్రభుత్వానికి నివేదిక సమర్పించామన్నారు. రైతు బిడ్డగా, రైతుల కష్టం తెలిసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మామిడి రైతులకు న్యాయం చేయాలని ఉద్దేశంతో తోతాపురి మామిడి కిలో రూ.8 పరిశ్రమల వాళ్లు కొనుగోలు చేయాలని, రూ.4 ప్రభుత్వ రాయితీ కలిపి రూ.12 అందించేలా నిర్ణయించారని, ఈ మేరకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు ప్రకటన చేశారని, ఉత్తర్వులు త్వరలో విడుదలవుతాయన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు విడుదలైనప్పటి నుంచి పరిశ్రమలు ప్రభుత్వం నిర్దేశించిన ధరకే రైతుల నుంచి కొనుగోలు చేయాలని, వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు పర్మిట్లు జారీ చేస్తున్నట్లు చెప్పారు. పర్మిట్లు పొందిన రైతులకు ప్రభుత్వం ప్రకటించిన రాయితీ సొమ్ములను జమ చేయడం జరుగుతుందన్నారు. పరిశ్రమలు జిల్లాలోని రైతులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి కొనుగోలు చేయాలన్నారు. నిర్ణయించిన గిట్టుబాటు ధర, ఇతర నిబంధనలను అతిక్రమించిన పరిశ్రమలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. మిగిలిన రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్ లోనే మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించామని, ఈ విషయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, వ్యవసాయ శాఖ మంత్రికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మేయర్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, మాజీ ఎమ్మెల్యే ఎఎస్ మనోహర్, తెదేపా నాయకులు చంద్రప్రకాష్, సురేంద్ర






## పిజిఆర్ఎస్ సమస్యలు వెంటనే పరిష్కరించండి
### - ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం తుడా టవర్స్ పనుల పురోగతిని ఇంజినీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. అనంతరం తుడా కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చిన వినతుల పరిష్కారం, తదితర అంశాలపై ఆయా విభాగాల అధికారులతో సమావేశమై సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తున్నారని, వెంటనే పరిష్కరించాలని అన్నారు. ముఖ్యంగా ప్లానింగ్, ఇంజినీరింగ్ విభాగాల్లో ఎక్కువ పెండింగ్ ఉంటున్నాయని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే సంబంధిత అధికారులు, సిబ్బంది పై చర్యలు తప్పవని హెచ్చరించారు. తుడా టవర్స్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, నాణ్యతతో పనులు చేయాలని అన్నారు. అధికారులు అందరూ సమన్వయం చేసుకుని పనులు పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో తుడా సెక్రటరీ డాక్టర్ శ్రీకాంత్, సూపరింటెండెంట్ ఇంజినీర్ కృష్ణారెడ్డి, ఈ.ఈ. రవీంద్ర, ప్లానింగ్ ఆఫీసర్ దేవికుమారి, తదితరులు ఉన్నారు.

## ప్రజా వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే బొజ్జల



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని పిఆర్ అతిథి గృహంలో శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజలు నుంచి వినతులను స్వీకరించారు, ఈ సందర్భంగా బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నా వద్దకు వచ్చిన ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతానని తెలిపారు. సదరు సమస్యలను సంబందించిన అధికారులకు పంపడం జరిగిందని, అర్జీదారునికి చరవాణి ద్వారా వారి సమస్య ఏ దశలో ఉందో తెలుపుతారని తెలిపారు. ప్రతి మండలము నుండి వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులకు పంపించి పరిష్కారం చేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాలోని ముస్లింలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లాలోని ముస్లింలకు పవిత్ర బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ భక్తి శ్రద్ధలతో సంతోషంగా సుహృద్భావ వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఇంచార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, కలెక్టర్ డా.వెంకటేశ్వర్ ఎస్, జిల్లా ఎస్.పివి.హర్ష వర్ధన్‌రాజు, ఎంపీలు, శాసన మండలి సభ్యులు, ఎంఎల్ఏ లు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, డిఆర్ఓ నరసింహులు తదితరులు తెలిపారు. బక్రీద్‌ను ముస్లింలు జరుపుకునే ముఖ్యమైన పండుగ అని, త్యాగానికి, దాతృత్వానికి ప్రతీక అని, ముస్లింలు సుఖ సంతోషాలతో సుహృద్భావతో కోవిడ్ నిబంధనలు పాటిస్తూ పండుగను జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.






## త్వరలో కుప్పం ప్రధాన రహదారి విస్తరణ



**చిత్తూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రాతినిథ్యం వహిస్తున్న ప్రాంతం, మూడు రాష్ట్రాల కూడలి ప్రదేశమైన కుప్పానికి పలు పనుల నిమిత్తం వేలాదిమంది ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. ప్రజల అవసరాలు కనుగుణంగా 2014-19 తెదేపా హాయంలో రహదారుల విస్తరణ ప్రణాళిక రచించారు. ఆపై అధికారంలోకి వచ్చిన వైకాపా పార్టీ వాటిని విస్మరించింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వీటి ప్రగతిపై దృష్టి చారించి ప్రజల కష్టాలు తీర్చేందుకు కృషి చేస్తున్నారు. కుప్పం ప్రధాన రహదారి అభివృద్ధి పనులను 2016 లో మూడు రీచ్ లు గా విభజించారు. మొదటి రిచ్ పనులు పూర్తిస్థాయిలో విస్తరణ చేపట్టి, రోడ్డు నిర్మించారు. రెండో రిచ్ పనులు కొంతమేరకు పూర్తయింది. గత ఐదేళ్ల వైకాపా ప్రభుత్వంలో రోడ్డు విస్తరణను పూర్తిగా విస్మరించడంతో కుప్పం ప్రధాన రహదారి రూపు కోల్పోయింది. ఆ రూపురేఖలను మార్చేందుకు కుప్పం మున్సిపల్ రిచ్ 3 మెయిన్ రోడ్ విస్తరణలో భాగంగా శుక్రవారం టీబీ రోడ్ సుజ్ఞానంద ఆశ్రమంలో రోడ్డు విస్తరణ గురించి దుకాణదారులు ఇంటి యజమానులుతో మునిసిపల్ అధ్యక్షుడు రాజ్ కుమార్, ప్ర కార్యదర్శి గోపీనాథ్, యూనిట్ ఇంచార్జ్ ఆర్ఆర్ రవి, బూత్ కన్వీనర్ శ్యాంసుందర్ 16వ వార్డు అధ్యక్షుడు మంజు అమర విష్ణు గార్ల ఆధ్వర్యంలో సంప్రదింపులు జరిపారు. ఇందులో భాగంగా కుప్పం పట్టణ ప్రధాన రహదారి అభివృద్ధికి చర్యలు చేపడుతున్నారు.రోడ్డుకు ఇరువైపులా పాదచారులు నడిచేందుకు ఫుట్పాత్, ట్రాఫిక్ నియంత్రించేందుకు సిగ్నల్ వ్యవస్థ, కూడళ్లు అభివృద్ధి చేయనున్నారు. పురపాలిక పరిధిలోని రోడ్లు, మురుగునీటి కాలువల నిర్మాణాలు, మౌలిక వసతులు, ఉద్యానవనాలు, శ్మశాన అభివృద్ధి, పట్టణ సుందరీకరణ పనులు చేపట్టనున్నారు.



## పలు దొంగతనం కేసుల్లో ఇద్దరు నిందితుల అరెస్టు

**దొరవారిసత్రం మేజర్ న్యూస్:** మండలంలోని నెలబల్లి, కృష్ణాపురం, తల్లంపాడు గ్రామాలలో, ఓజిలి మండలంలోని కురుగొండ, చిలుకూరు మండలంలోని వేళ్ళ గ్రామాలలో పలు గుడి, ఇళ్లలో దొంగతనాలు చేసిన ఇద్దరు ముద్దా యిలను క్షుణ్ణంగా దర్యాప్తు చేసి ఇద్దరు ముద్దాయిలను తల్లంపాడు టోల్ ప్లాజా వద్ద అరెస్టు చేసి వారివద్ద నుండి దొంగ సొత్తును స్వాధీ నపరుచుకున్న ఎస్సై అజయ్ కుమార్. సూళ్లూరుపేట పోలీస్ స్టేషన్ లో దార ప్రసన్నకుమార్ పై 13 కేసులు నమోదు అయి ఉన్నాయని, ముద్దాయిల వద్ద నుండి 24 గ్రాముల బంగారం, రూ.3 వేల నగదు స్వాధీనం చేసుకున్నామని ఎస్సై అజయ్ కుమార్ తెలిపారు.




## హైవేపై లారీ బోల్తా



**నాయుడుపేట, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని అయ్యప్పరెడ్డి పాళెం క్రాస్‌రోడ్డు సమీపంలో లారీ బోల్తా పడిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. కర్ణాటకలోని కోలార్ నుంచి మిర్చిలోడ్‌తో వెళుతున్న లారీ అయ్యప్పరెడ్డిపాళెం క్రాస్‌రోడ్డు వద్దకు వచ్చే సరికి డ్రైవర్ రాజేష్ నిద్రమత్తులోకి జారుకోవడంతో అదుపుతప్పి బారిగేట్లను ఢీకొని రోడ్డుపక్కన బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ రాజేష్‌కు స్వల్పగాయాలు కావడంతో అతడిని 108 వాహనంలో నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదం కారణంగా జాతీయ రహదారిపై ట్రాఫిక్ అంతరాయం ఏర్పడడంతో హైవే పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్ క్రమబద్దీకరించే చర్యలు చేపట్టారు.

## రైల్వేస్టేషన్‌లో ప్రారంభం కాని తూర్పు వైపు రైల్వే టికెట్ బుకింగ్ కౌంటర్..



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట రైల్వే స్టేషన్‌లో కేంద్ర ప్రభుత్వం కోట్లు రూపాయలు ఖర్చు చేసి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేసింది, కానీ ఇక్కడ అన్ని ఉన్నా అల్లుడు నోట్లో శని అన్న సందంగా ఇక్కడ ప్రయాణికులకు నిత్యం అవసరమైన తూర్పు వైపు ఉన్న టికెట్ కౌంటర్ ను మాత్రం ప్రారంభించకుండా వదిలేసింది, రైల్వే స్టేషన్‌కు తూర్పు వైపున ఉన్న వారు రైలు ఎక్కాలంటే మెయిన్ బుకింగ్ దగ్గరికీ వెళ్లి టికెట్‌ను తీసుకోవలసిందే ఇది ప్రయాణికులకు ఇబ్బందికరంగా ఉండటంతో తీవ్ర ఇబ్బందులు ఏరుకొంటున్నారు, ఈ రైల్వే స్టేషన్లో 30 శాతంకు పైగా ప్రయాణికులు తూర్పు వైపు నుండి వచ్చి రైలు ఎక్కుతుంటారు. అభివృద్ధి చేసిన రైల్వే స్టేషన్ ప్రారంభించడం లో రైల్వే అధికారులు చూపించిన శ్రద్ద మరి ఎప్పటినుంచో మూతపడి ఉన్న తూర్పు వైపు టికెట్ బుకింగ్ ను ఎందుకు ప్రారంభించలేక పోతున్నారో అర్థంకాక ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు, దీని పై స్థానిక ప్రజలు ఎన్నిసార్లు నేతల దృష్టికి,అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా స్పందన కనిపించడం లేదు, ఇకనైనా రైల్వే అధికారులు తూర్పు వైపు ఉన్న టికెట్ బుకింగ్ ప్రారంభిస్తారని ఎదురు చూస్తున్నారు.



## జనసేన పార్టీ నేత అజయ్ కుమార్‌కు స్వాగతం

శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్‌కి జనసేన పార్టీ నేత కొట్టే సాయి ఘన స్వాగతం పలికారు. నెల్లూరు జిల్లా పర్యటనకు విచ్చేసిన టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ కి తిరుపతి విమానాశ్రయంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కొట్టే సాయి ఆధ్వర్యంలో ఘనంగా ఆహ్వానం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ మండల అధ్యక్షులు దండి రాఘవయ్య, పట్టణ కార్యదర్శి కవిత జనసేన నాయకులు కుమార్, ఈర్ల చిరంజీవి, లీలధర్, బాలు, సురేష్, కాపునాడు నియోజకవర్గం ఇన్చార్జ్ గరికపాటి చంద్ర, కాపునాడు టౌన్ ప్రెసిడెంట్ పగడాల ప్రతాప్, బాలాజీ, మేఘ వర్ణం, దాము తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి సంప్రోక్షణ కార్యక్రమంలో చల్లా

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని గుడిసిబండ పంచాయతీ గూడూరుపల్లి గ్రామం నందు వెలిసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి సంప్రోక్షణ కార్యక్రమంలో శుక్రవారం టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని ఆదర్శ దేవాలయంగా తీర్చిదిద్దిన ధర్మకర్తలకు గ్రామ ప్రజలకు విరాళాలు అందించిన దాతలకు ఆ స్వామివారి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ వారి మీద ఉండాలని వారందరూ ఆయురారోగ్య ఐశ్వర్యాలతో ఉండాలని కోరుకుంటున్నా అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు మాధవరెడ్డి, చౌడేపల్లి మండల అధ్యక్షులు రమేష్ రెడ్డి( చిట్టి), జనసేన మండల అధ్యక్షులు విరుపాక్షి, సీనియర్ టిడిపి నాయకులు సి.వి.రెడ్డి, పోలీస్ గిరి, శ్రీకాంత్, క్లస్టర్ ఇంచార్జ్ గంగాధర్, మండల ప్రధాన కార్యదర్శి మోపూరు మోహన్, భీమ, గాని పల్లి మాజీ సర్పంచ్ రమణ, సమీపతి యాదవ్, వెంకట్ రెడ్డి, రాంబాబు, హరి, మంగళం సోమశేఖర్, కంగా నెల్లూరు రమణ, ప్రసన్నయ్య గారి పల్లి ఆనంద్, వడ్డెర సంఘంసుబ్రహ్మణ్యం, అడవి నాత కుంట శ్రీనివాసులు, జనసేన నాయకులు పగడాల రమణ, చైతన్య రాయల్, బొట్టు శీను, బాలాజీ నాయక్, హరి నాయక్, పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## జూలైలో జరిగే సీపీఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చిత్తూరు జిల్లా కార్యవర్గ సమావేశం శుక్రవారం ఎస్టియు కార్యాలయంలో జయలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో చర్చించవలసిన అంశాలను గత జిల్లా కార్యవర్గ సమావేశం నుండి ఈనాటి వరకు జరిగిన పార్టీ కార్యకలాపాలను సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్. నాగరాజు జిల్లా కార్యవర్గ సభ్యులకు వివరించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు మాట్లాడుతూ.. గత మూడు సంవత్సరాలుగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చేస్తున్న ప్రజా పోరాటాలు, సేవా కార్యక్రమాలు దృష్టిలో ఉంచుకొని రానున్న మహాసభలో ప్రజా సమస్యల పైన, రాష్ట్ర సమగ్ర అభివృద్ధి పైన చర్చించి భవిష్యత్తు కార్యచరణ రూపొందించుకోవడానికి సిపిఐ జాతీయ మహాసభలు పంజాబ్ రాష్ట్రంలోని, చతిస్గడ్ లో సెప్టెంబర్ నెలలో జరుగుతుందని, సిపిఐ రాష్ట్ర మహాసభలు ఆగస్టు 20 నుండి ఒంగోలు జిల్లాలో జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి టి.జనార్దన్‌తో పాటు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె. మణి,టీ. కోదండయ్య, కే. విజయ గౌరీ, యస్ .జయలక్ష్మి, దాసరి చంద్ర ఏ.సత్యమూర్తి,కె.రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## ఆరు కుటుంబాలను వెలివేసిన కుల పెద్దలు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఆరడి గుంట పంచాయతీ అమ్మి గాని పల్లి గ్రామంలో గత నెలలో జరిగిన గంగ జాతరలో ఇంటి ముందర డప్పు వాయిద్యాల ఊరేగింపు సందర్భంలో వివాదం రేగింది. ఈ వివాదం నేపథ్యంలో గ్రామంలో ఆరు కుటుంబాలతో ఎవరు మాట్లా డరాదని పండగలు పబ్బాలకు పిలవద్దని వారి వద్ద నుంచి పాలు వారు పండించే వ్యవసాయ పంటలు కొనవద్దని పెద్దలు హుకుం జారీ చేశారని శుక్రవారంబాధితులు విలేకరుల సమావేశంలోవాపోయారు. కుల పెద్దలు పెట్టిన ఆంక్షలతో ఇబ్బందులు పడుతున్నామని తమ కుటుంబాలకు న్యాయం చేయాలని బాధితులు పోలీసులను ఆశ్రయించామన్నారు.




## సబ్సిడీ వేరుశనగ విత్తనాలు పంపిణీ

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** రైతులకు అండగా కూటమి ప్రభుత్వం ముందంజలో ఉంటుందని చిత్తూరు టీడీపీ పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్ అన్నారు. చిత్తూరు మండలం పాలూరు గ్రామపంచాయతీ రైతు భరోసా కేంద్రం నందు పాలూరు, పచ్చనపల్లి గ్రామపంచాయతీ రైతులకు వేరుశనగ విత్తన కాయలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మోహన్‌రాజ్ మాట్లాడుతూ రైతులందరికీ పారదర్శకంగా వేరుశనగ విత్తనాలను అందిస్తున్నామని అన్నారు. రైతులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని రైతులే దేశానికి వెన్నెముక లాంటి వారని, రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆ దిశగా అడుగులు వేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు మెషాక్ మండల రైతు అధ్యక్షులు సుధీర్, వ్యవసాయ శాఖ అధికారులు మోహన్ కృష్ణ, శరత్, రైతులు దామోదర్, బాబు, అంజి, పట్టాబి, జీవమ్మా, ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు.



### కుంభాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్న
## ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్

**నగరి, మేజర్ న్యూస్:** నగరి మున్సిపాలిటీ చింతలపట్టెడ శ్రీ శరవణ వినాయగర్ ఆలయంలో మహా కుంభాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్న నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ అనంతరం నగరి రూరల్ మండలం అయనంబాకం శ్రీ పట్టాభిరామ ఆలయం మహా కుంభాభిషేకం, సీతారాముల కళ్యాణోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో ఇచ్చిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు



**శాంతిపురం, మేజర్ న్యూస్:** పింఛన్ల పెంపు.. నెలకు 64 లక్షల మందికి రూ.2720 కోట్లు పంపిణీ. ఏడాదిలో చేసిన ఖర్చు రూ. 34 వేల కోట్లు. 16,347 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి... మొదటి సంతకం హామీ నెరవేర్చిన ప్రభుత్వం దీపం-2 కింద 3 సిలిండర్లు ఉచితం. ఇప్పటికి కోటి సిలిండర్లు డెలివరీ. ఈ పథకం కోసం ఏడాదికి రూ.2684 కోట్లు ఖర్చు. గత ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు. అధికారంలోకి రాగానే రోడ్లపై గుంతలు పూడ్చే కార్యక్రమం. ఇప్పటికి రూ.1200 కోట్లు ఖర్చు చేసి 20 వేల కి.మీ రోడ్లు బాగు చేసిన ప్రభుత్వం మత్స్యకారుల ఉపాధిని దెబ్బతీసే 217 జీవో రద్దు. మత్స్యకారుల సేవలో పథకం ద్వారా రూ.20 వేల ఆర్థిక సాయం కింద రూ. 259 కోట్లు ఇప్పటికే అందజేత. 203 అన్న క్యాంటీన్లు. మరో 61 అన్నా క్యాంటీన్ లు సిద్ధం. 21 ప్రధాన దేవాలయాల్లో నిత్య అన్నదానం చెత్త పన్ను రద్దు. పేరుకుపోయిన 83 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త తొలగింపు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 55,57,525 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ. దీని కోసం 8,50,342 మంది రైతులకు రూ.13,584 కోట్లు చెల్లింపు. ధాన్యం రైతులకు గత ప్రభుత్వం బకాయి పెట్టిన రూ.1674 కోట్లు కూడా అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లో చెల్లించిన కూటమి ప్రభుత్వంలో రూ.990 కోట్లు పంచాయతీల్లో అభివృద్ధి పనులకు కేటాయింపు. రూ.4500 కోట్లతో గ్రామాల్లో మళ్లీ వెలుగులు - 30 వేల పనులకు శ్రీకారం. రాష్ట్రానికి మళ్లీ పెట్టుబడులు. 78 ప్రాజెక్టుల ద్వారా రూ.9.20 లక్షల కోట్ల పెట్టుబడులు వీటితో 5.70 లక్షల ఉద్యోగాలకు అవకాశం. అనకాపల్లి జిల్లాలో రూ.1.85 లక్షల కోట్లతో ఎన్టిపిసి గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు కు శంకుస్థాపన శ్రీ సిటీలో రూ. 5000 కోట్లతో ఎల్ జి ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ రూ. 65 వేల కోట్లతో రిలయన్స్ కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్లు. అమరావతికి కేంద్రం ద్వారా రూ.15 వేల కోట్ల ఆర్థిక సాయం పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం రూ.12500 కోట్లు విడుదల స్టీల్ ప్లాంట్ కు రూ.11,400 కోట్లు కేంద్ర ప్యాకేజ్ ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామిక వాడలకు కేంద్రం రూ.5 వేల కోట్లు కేటాయింపు విశాఖకు రైల్వే జోన్ మంజూరు. నిర్మాణ పనులు ప్రారంభం అనకాపల్లిలో రూ.1.35 లక్షల కోట్లతో అర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ కు అవగాహణరామాయపట్నంలో రూ.96,862 కోట్లతో బిసిపిఎల్ రిఫైనరీ కి ఒప్పందం 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులకు శ్రీకారం...ఇప్పటికి 42 చోట్ల పనులు ప్రారంభం ఉచిత ఇసుక పాలసీ ద్వారా నిర్మాణ రంగానికి ఊతం రైతులకు మళ్లీ 90 శాతం సబ్సిడీతో డ్రిప్ పరికరాల పంపిణీ పథకం ప్రారంభం పాడి రైతుల కోసం రూ. 2 లక్షల సబ్సిడీతో షెడ్లు నిర్మాణం కొత్త మద్యం విధానం ద్వారా జె బ్రాండ్లకు చెల్లు.. నాణ్యమైన మద్యం వాట్సప్ గవర్నెన్స్ మన మిత్ర ద్వారా 350 రకాల పౌర సేవలకు శ్రీకారం హంద్రీనీవా కాలువ విస్తరణకు ప్రభుత్వం ఒకే చెప్పింది.

## డీఎస్సీ అభ్యర్థులకు మజ్జిగ పంపిణీ




**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి పరిసరాల్లో ఉన్న స్థానిక టాటా డిజిటల్ లో - డీఎస్సీ పరీక్ష కేంద్రం వద్ద టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే మొట్టమొదటి సంతకం డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలచేసారని గుర్తు చేశారు. కూటమితోనే ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి జరుగుతోందని ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నిబద్ధతతో పని చేస్తున్నారని, గత వైసీపీ ప్రభుత్వంలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల మీద ఎవరైనా నిరుద్యోగులు ఇష్టం వచ్చిన కేసులు పెడుతూ నిరుద్యోగ ఆంధ్రప్రదేశ్ గా మార్చేసిన సంఘటనలను గుర్తు చేశారు. నాడు - నేడు అనే పేరుతో వైసీపీ నాయకులకే కాంట్రాక్టులు కేటాయిస్తూ నాణ్యతం లేని పాఠశాల భవనాలు నిర్మించారని విమర్శలు చేశారు. విద్యార్థులకు ఏ అవరోధాలు లేకుండా విద్యాభ్యాసం జరగాలన్న సదుద్దేశం తో నూతన డిఎస్సీ ద్వారా 16,347 పోస్టులను భర్తీ చేసి రానున్న విద్యాసంవత్సరం నుండి ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఉపాధ్యాయులుగా ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే విధంగా ప్రణాళిక రూపొందించడం చాలా సాహసోపేతమైన నిర్ణయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నందకిషోర్, జశ్వంత్, జ్ఞానేష్, శీను, అరవింద్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## వజ్ర్ జ్యువెలరీ షోరూం ప్రారంభం

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలో నూతనంగా ఏర్పాటు చేసిన వజ్ర్ జూలర్స్ షోరూంను తిరుపతి నగర మేయర్ డాక్టర్ శిరీష శుక్రవారం ప్రారంభించారు. స్థానిక వి.వి.మహల్ రోడ్ లోని లలిత జువెలర్స్ పక్కన కొత్తగా ఏర్పాటుచేసిన షోరూంను జ్యోతి ప్రజ్వలన్నతో ప్రారంభించినారు. మేయర్ విలేకరులతో మాట్లాడుతూ వజ్ర్ జ్యువెలర్స్ అవుట్ లెట్ కొద్ది సంవత్సరాలుగా తిరుపతిలో ఉందన్నారు. ఎప్పుడు ప్రత్యేకంగా షోరూం ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం వంటి మహా నగరాలకు పరిమితమైన వజ్ర్ జువెలర్స్ ను తిరుపతికి తీసుకురావడం శుభ పరిణామం అన్నారు. షోరూం ప్రారంభం సందర్భంగా గ్రామ బంగారుకి వంద రూపాయలు ప్రత్యేక తగ్గింపు అందిస్తున్నారని, ఇక్కడ కొనుగోలు చేసిన వినియోగదారులకు నెలవారి బోనసులు సైతం అందిస్తారని వెల్లడించారు. ఆకర్షణీయ మైన ఆభరణాలు అతి తక్కువ ధరలకు ఇక్కడ లభ్యమవుతాయని, వినియోగదారుల అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షోరూం ఎండి అరుణ మసరెడ్డి, ప్రముఖ వైద్యులు డాక్టర్ రమణయ్య, డాక్టర్ నిర్మల,బ్రాంచ్ హెడ్ మైథిలి, బ్రాంచ్ మేనేజర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఈ లైట్లుకు మోక్షం ఎప్పుడు



**బంగారుపాలెం, మేజర్‌న్యూస్:** మండలంలోని కేజీ సత్రం నేషనల్ హైవే నందు ప్రతి నిత్యం వేలాదిగా వాహనాలు ఇరువైపులా ప్రయాణిస్తుంటాయి. ఈ యొక్క నేషనల్ హైవే నుంచి ఒక వైపు తంబుగానిపల్లె, మంగళపల్లె, వెంకటాపురం, జిల్లేడుపల్లె, కేజీ సత్రం,ఛీకూరుపల్లె గ్రామము లకు వెళ్లడానికి యూటర్న్ కలదు, అలాగే ఇంకోవైపు గా కల్లూరుపల్లె,కాటప్పగారిపల్లె, ఎద్దులవారిపల్లె, బోడబండ్ల కు వెళ్లడానికి సాయంత్రం వేళ వాహనములు ప్రయాణించే సమయంలో వెలుతురు లేని కారణంగా ప్రతినిత్యం ఏదో ఒక సంఘటనలు జరుగుతూ ఉన్నాయని, ఈ సర్కిల్ నందు లైట్లు వేసి సుమారు 6 నెలలకు పైగా కావస్తున లైట్లు వెలగడం లేదని, ఈ లైట్లను అధికారులు స్పందించి వెంటనే మరమ్మత్తులు చేసి వెలిగించి అలాగే సర్కిల్ నందు సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేసి ప్రతినిత్యం ఉదయం పొలాల వద్దకు వెళ్లి సాయంత్రం సమయంలో పశువులతో గ్రామానికి తిరిగి వెళ్లు రైతులకు, రోడ్డు నుంచి పరిసర గ్రామాలకు ప్రయాణించే వాహన దారులకు, జరుగు ప్రమాదాలను అరికట్టి,ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పరిసర గ్రామ ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

## ఎస్వీయు పరిధిలో డిగ్రీ ఇన్ స్టెంట్ పరీక్షల ఫీజు గడువు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ ఐదవ సెమిస్టర్ ఇన్ స్టెంట్ పరీక్షల కోసం నోటిఫికేషన్ ను ఎస్వీయూ పరీక్షల నియంత్రణాధికారి డా? రాజమాణిక్యం శుక్రవారం విడుదల చేశారు. 2022 –23 బ్యాచ్ లో రెగ్యులర్‌గా డిగ్రీ చదివి, ఐదవ సెమిస్టర్ ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం ఎస్వీయూ ఇన్ స్టెంట్ పరీక్షలు నిర్వహిస్తుందని, ఈనెల 25 నుండి ఈ పరీక్షలు ఉదయం, మధ్యాహ్నం సెషన్స్‌లో జరుగుతాయని ఆయన తెలియజేశారు.అయితే ఐదవ సెమిస్టర్ పరీక్ష ఫెయిల్ అయిన విద్యార్థులు నిర్ణీత గడువు లోగా ఫీజు చెల్లించాలన్నారు. ఒక సబ్జెక్టుకు 3వేలు, రెండు సబ్జెక్టులకు 4,500, మూడు సబ్జెక్టులకు 5 వేలు, నాలుగు సబ్జెక్టులకు 5,500,అయిదు సబ్జెక్టులకు 6 వేలు,ఆరు సబ్జెక్టులకు 6,500 రూపాయలు ఫీజు చెల్లించాల్సి వుంటుందని ఆయన వివరించారు. 16వ తేదీ లోపు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా విద్యార్థులు పరీక్షలకు దరఖాస్తు చేసుకోవచ్చని,1500 రూపాయల అపరాధ రుసుంతో ఈనెల 18వ తేదీ వరకు,3,500 రూపాయల అపరాధ రుసుముతో 20వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు.సంబంధిత వివరాలను ఎస్వీయూ పరీక్షల వెబ్ సైట్లో చూడవచ్చని ఆయన తెలిపారు.

## నిబంధనలుకు వ్యతిరేకంగా నడుపుతున్న నారాయణ స్కూల్ పై చర్యలు తీసుకోవాలి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని నారాయణ స్కూల్ లో ఫీజులు రూపంలో వేలాది రూపాయిలు వసూలు చేస్తూ ప్రభుత్వ నిభందనలు పాటించకుండా నిబంధనలకు వ్యతిరేకంగా బుక్స్. యూనిఫామ్. బెల్టు. షోలు అమ్ముతూ విద్యార్థుల నుండి వేలాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారని ఏఐఎస్ఎఫ్ నేత కోకిల ముని చందు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణ స్కూల్ యాజమాన్యం ముందస్తు అడ్మిషన్ లు చేసుకుని ఎండ వేడిని కూడ లెక్క చేయకుండా క్లాస్ లు నిర్వహిస్తున్నారని నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్న నారాయణ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శనివారం శ్రీకాళహస్తి నారాయణ స్కూల్ ముందు ధర్నా నిర్వహిస్తామనని తెలిపారు.

## వృద్ధురాలి మెడలో బంగారు గొలుసు చోరీ



రామచంద్రపురం మేజర్‌న్యూస్ : మండలంలోని సొరకాయల పాల్యం పంచాయతీ చల్లా వారి పల్లె గ్రామానికి చెందిన 70 సంవత్సరాల కాంతమ్మ ఆవు కోసం తమ పొలంలో ఉన్న పచ్చి గడ్డిని కోసి తిరిగి వస్తున్నది. గడ్డిమోపు బరువుగా ఉండడంతో రోడ్డుపై పెట్టి కూర్చుని ఉంది. ఇంతలో వెనుక నుంచి వచ్చిన ఓ వ్యక్తి మెడను పట్టుకొని మెడలో ఉన్న 30 గ్రాముల బంగారు లాక్కుని వెళ్లారు. లాగే సమయంలో కాంతమ్మ రోడ్డుపై పడటంతో చేతలకు కాళ్లకు గాయాలు అయ్యాయి. కొద్దిసేపటి తరువాత ఆమె తేరుకుని కుటుంబ సభ్యుల సమాచారం అందించింది. అనంతరం కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్కు వచ్చి సమాచారం అందించడంతో నిందితుడు కోసం పలు బృందాలుగా పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

## జాతీయ రహదారిపై అగ్నికి ఆహుతైన పార్సెల్ లారీ

**తడ మేజర్ న్యూస్:** తడ పోలీస్ స్టేషన్ వద్ద జాతీయ రహదారిపై ఓ పార్సిల్ లారీ అగ్నికి ఆహుతి అయిన శుక్రవారం ఘటన చోటు చేసుకుంది. స్థానికుల వివరాల మేరకు ధర్మాకోల్ లోడ్ తో వచ్చిన పార్సిల్ లారీ తడ పోలీస్ స్టేషన్ సమీపానికి వచ్చేసరికి అక్కడ ఒక్కసారిగా లారీ లోపల నుండి పొగలు రావడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. లారీ నుండి పొగలు వచ్చిన కొద్దిసేపటికి ఒక్కసారిగా మంటలు ఎగిసిపడిన మంటలు ఎగిసిపడ్డాయి దీంతో పోలీస్ సిబ్బంది అప్రమత్తమై సూళ్లూరుపేట ఫైర్ ఇంజన్, అపాచీ పరిశ్రమ ఫైర్ ఇంజన్ కు సమాచారం ఇవ్వడంతో వెంటనే అక్కడకు చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చే ప్రయత్నం చేశారు. ఈ లారీ ధర్మకోల్ లోడ్ కావడంతో మంటలు ఫైర్ ఇంజన్ సాయంతో ఆర్పే ప్రయత్నం చేస్తున్న, మంటలు అదుపులోకి రాకపోవడంతో తడ ఎస్సై కె కొండప నాయుడు వెంటనే శ్రీ సిటీ కి ఫోన్ చేసి అక్కడ నుంచి మూడవ ఫైర్ ఇంజన్లను రప్పించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. పార్సెల్ లారీలో నుంచి మంటలు వ్యాపించిన ఎటువంటి ప్రాణహాని, ప్రమాదం జరగకపోవడంతో అధికారులు, ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. రహదారిపై ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఎస్సై కె కొండప్ప నాయుడు తన సిబ్బందితో చర్యలు చేపట్టారు .



## ఎస్వీయంవివిలో ఘనంగా “యోగాంధ్ర 2025” కార్యక్రమం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న “యోగాంధ్ర 2025”లో భాగంగా శుక్రవారం శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం(ఎస్పియంవివి)లో బోధనా సిబ్బంది ఉత్సాహంగా యోగ కార్యక్రమంలో పాల్గొని యోగాసనాలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. ఉమ మాట్లాడుతూ.. ప్రతిరోజు ఉదయం 6:30 నుండి 7:30 గంటల వరకు ఆన్ లైన్‌లో ఈ నెల 21 వరకు యోగ కార్యక్రమాలు నిర్వహిస్తుండటంతో పాటు,యూనివర్సిటీలో కూడా యోగాసనం కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే బయట వారికి కూడా ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం నుండి ఈ కార్యక్రమాన్ని చేస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండటానికి యోగాని తప్పనిసరిగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టీచింగ్ ఫ్యాకల్టీ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్.రజిని, వివిధ విభాగాల డీన్‌లు, విభాగాధిపతులు పాల్గొన్నారు.





## బక్రీద్‌ను శాంతియుతంగా జరుపుకోవాలి

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ప్రజలందరూ కలిసి మెలిసి శాంతియుతంగా బక్రీద్ పండుగ జరుపుకోవాలని చిత్తూరు వన్ టౌన్ సిఐ మహేశ్వర,టూ టౌన్ సిఐ నెట్టికంటయ్య తెలిపారు. జిల్లా ఎస్పీ మణికంత చందోలు ఆదేశాల మేరకు టౌన్ డీఎస్పీ సాయినాథ్ సూచనలు మేరకు శుక్రవారం నగరంలోని ముస్లిం మత ఎద్దాలతో కమిటీ సమావేశం నిర్వహించందం జరిగింది. ఈ సందర్భంగా సీఐలు మాట్లాడుతూ... ఈ నెల 7వ తేదీన బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. నిబంధనల మేరకు పోలీసులకు సహకరించాలని అన్నారు. మత సామరస్యానికి ప్రతీకగా కొనసాగుతున్నదని అన్నారు. ఏమైనా సమస్యలుంటే డయల్ 112కి గాని,లేదా పోలీస్ వాట్సప్ 9440900005 నంబర్ కిగాని ,స్థానిక పోలీసులకు గాని తెలియజేయాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తును పటిష్టం చేస్తామన్నారు.

## డీఎస్సీ అభ్యర్థులకు మజ్జిగ పంపిణీ..



**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతిలో ప్రారంభమైన డీఎస్సీ పరీక్షలు రాసేందుకు విచ్చేసిన అభ్యర్థులకు తెలుగు నాడు స్టూడెంట్ ఫెడరేషన్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్ ఆధ్వర్యంలో శుక్రవారం మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. తిరుపతి రూరల్ మండలం చెర్లోపల్లి సమీపంలో ఉన్న టాటా అయాన్ డిజిటల్ కేంద్రంలో డీఎస్సీ అభ్యర్థులు పరీక్షలు రాసేందుకు విచ్చేశారు. ఈ సందర్భంగా హేమంత్ రాయల్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు స్వీకరించిన వెంటనే మొదటి సంతకం భారీ మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల మీదనే పెట్టడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలన్నీ రోజురోజుకు ఎంతో అభివృద్ధి చెందుతున్నాయని, మంత్రి లోకేష్ నిబద్ధతతో పనిచేస్తున్నారని ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులు ఆయన సేవలను ప్రశంసిస్తున్నారు అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు ఉపాధ్యాయ పోస్టులు కల్పించకుండా మోసం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నందకిషోర్ జస్వంత్, జ్ఞానేష్, శీను, అరవింద్, విష్ణు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు ఎమ్మెల్యే గురజాల దుస్తుల పంపిణీ



**చిత్తూరు కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** చిత్తూరు నగరపాల సంస్థ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు మూడు జతల దుస్తులను ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, మేయర్ ఎస్ అముద అందించారు. శుక్రవారం సాయంత్రం కట్టమంచి లోని మామిడికాయల యార్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా నగరపాల సంస్థ పారిశుధ్య కార్మికులకు యూనిఫామ్ గా మహిళా కార్మికులకు మూడు చీరలు, పురుషులకు యూనిఫామ్, దుస్తులు టవల్స్, యా ప్రాన్స్ అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నగరంలో పారిశుధ్య నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన సౌకర్యాలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. నగరంలో పారిశుద్ధ్యం మరింత మెరుగ్గా ఉంచేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కమిషనర్ పి నరసింహ ప్రసాద్, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, చంద్ర ప్రకాష్, ఎంహెచ్వో డా లోకేష్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## గో మాంసం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

**- రెండవ పట్టణ సీఐ నెట్టికంటయ్య**



**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గోవులను వధించిన మాంసం విక్రయించిన కఠిన చర్యలు తప్పవని రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ నెట్టికంటయ్య సంబంధిత వ్యక్తులను హెచ్చరించారు. శుక్రవారం చిత్తూరు టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గో వద, గో మాంసం విక్రయం చేసే బాబు, ఎం శివ, జి సెల్వం, ఎం భాస్కర్, ఎం చిన్న తంబి, ఏ. చిదంబరం తదితరులు రెండవ పట్టణ పోలీస్ స్టేషన్కు రప్పించి నేడు బక్రీద్ పండుగ సందర్భంగా గో మాంసాన్ని, గో వధను చేపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## కరోనా వ్యాప్తి నివారణకు ముందస్తు చర్యలు




వెదురుకుప్పం, మేజర్ న్యూస్: మండలంలో కరోనా వ్యాప్తి చెందకుండా గ్రామ సచివాలయాల్లో పారిశుద్ధ్యపు పనులను ముమ్మరంగా చేపడుతున్నట్లు ఎంపీడీవో ఎల్ పురుషోత్తం తెలిపారు. శుక్రవారం వెదురుకుప్పం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ నాగరాణి అధ్యక్షతన ఎంపీడీవో కార్యాలయంలో జరిగింది. కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని, యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. అభివృద్ధి పనులకు ప్రజాప్రతినిధులు సహకరించాలని ఆయన కోరారు. పలువురు ఎంపీటీసీలు మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి సభ దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు చలంపాళ్యం సుకుమార్, మండల స్థాయి వివిధ శాఖల అధికారులు, డి డి ఓలు, కార్యదర్శులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యంలో పురుగులు

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** మండలం బీడీ కాలనీలో సివిల్ సప్లై గోదాము నుంచి రేష్మి బియ్యం పురుగులు ఆ ప్రాంత ప్రజలకు కునుకు లేకుండా చేస్తున్నాయి. ప్రతినిత్యం ప్రతి కుటుంబంలో దండయాత్ర చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ప్రభుత్వ అధికారులు స్పందించి రేష్మి బియ్యం పురుగులును అరికట్టాలని ఆ ప్రాంత ప్రజలను కాపాడాలని కోరుతున్నారు.



## అమ్మవారి సేవలో
# తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుచానూరు పద్మావతి అమ్మవారిని తుడా చైర్మన్, టీటీడీ బోర్డు ఎక్స్ అఫీషియో మెంబర్ డాక్టర్ సి.డాలర్స్ దివాకర్ రెడ్డి శుక్రవారం సాయంత్రం దర్శించుకున్నారు.ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు, దివాకర్ రెడ్డికి ఘన స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం కల్పించారు.దర్శనానంతరం ఆశీర్వాద మండపంలో వేదపండితుల వేద ఆశీర్వాదం అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేసారు. అనంతరం ఆలయం వెలుపల పలువురు స్థానికులు, కూటమి నాయకులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఆలయ ఇన్స్పెక్టర్లు ప్రసాద్, సుభాస్కర్, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ ఆధ్వర్యంలో
# ప్రాంతీయ విజ్ఞాన కేంద్రంలో మొక్కలు నాటకం




**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్‌కి చెందిన ఆస్టర్ వాలంటీర్లు తిరుపతి ప్రాంతీయ విజ్ఞాన కేంద్రం సహకారంతో అవగాహన కార్యక్రమం, వృక్షార్చన మొక్కల పేరు ట్యాగ్ చేసే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్.ఎస్.ఎస్. మురళి సంయుక్త ముఖ్య పర్యావరణ ఇంజినీర్ (తిరుపతి కర్నూలు) డా. శ్రీధర్ ముని, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ – ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ హాజరై, ప్లాస్టిక్ వినియోగం తగ్గించాల్సిన అవసరం, మొక్కలు నాటడం వల్ల కలిగే లాభాలు పర్యావరణం పరిశుభ్రంగా ఉంచుకోవడంపై విలువైన సందేశాలను అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, ఆస్టర్ నారాయణాద్రి వారు 100 మొక్కలను ప్రాంతీయ విజ్ఞాన కేంద్రంలో నాటారు. అలాగే, చిన్న పిల్లల కోసం విజ్ఞాన సంబంధిత గేమ్స్ నిర్వహించబడ్డాయి. విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది. ఇది పిల్లల్లో పర్యావరణంపై ఆసక్తిని కలిగించింది. ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ వాలంటీర్లు మేనేజ్‌మెంట్ పర్యావరణ పరిరక్షణ కోసం శ్రమిస్తున్న ప్రభుత్వ సంస్థలు, విజ్ఞాన కేంద్రాలు, కాలుష్య నియంత్రణ మండలులు వంటి కేంద్రాలకు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ విధంగా సమాజానికి నిరంతరం అవగాహన కలిగించే కార్యక్రమాల్లో భాగస్వామ్యం కొనసాగిస్తామని తెలిపారు.




# కన్నుల పండుగగా గోవిందరాజస్వామి గరుడసేవ



(మొదటిపేజీ తరువాయి)

నిష్కళంకత, ఉపకారగుణం సమాజానికి స్ఫూర్తిదాయకాలు. జ్ఞాన, వైరాగ్య ప్రాప్తిని కోరే మానవులు జ్ఞాన, వైరాగ్య రూపాలైన రెక్కలతో విహరించే భగవదధిష్ఠితుడైన గరుడుని దర్శించి అభీష్టసిద్ధి పొందుతారు. ఇందుకే గరుడసేవకు ఎనలేని ప్రచారం, ప్రభావం విశిష్టత ఏర్పడ్డాయి. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్ స్వామి, చిన్న జీయర్‌స్వామి, జేఈవో వి. వీరబ్రహ్మం, ఎఫ్ ఏ అండ్ సిఏవో ఓ బాలాజీ, డిప్యూటీ ఈవోలు ఎం.లోకనాథం, ఎస్ఈ జగదీశ్వర్ రెడ్డి, వి. ఆర్. శాంతి, ఏఈఓ మునికృష్ణారెడ్డి, వలంపురం అధికారులు, అర్చకులు, శ్రీవారి సేవకులు, భక్తులు పాల్గొన్నారు.









జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

| | |
|---|---|
| కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232 | ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116 |

# పోలీసు సిబ్బంది ఎవరైనా తప్పు చేస్తే... చర్యలు కఠినంగా ఉంటాయి జాగ్రత్త

### జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో ఏఆర్ పోలీసు సిబ్బందితో శుక్రవారం పేరేడ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం అనేది ఎంతో క్రమశిక్షణ తో కలిగిన ఉద్యోగం అన్నారు. పోలీసులలో ఏ ఒక్క పోలీసు సిబ్బంది తప్పు చేసిన దాని ప్రభావం పోలీసులందరి మీద పడుతుందన్నారు.మీరు పోలీసు వ్యవస్థకు చెడ్డ పేరు తీసుకురావద్దన్నారు. ఎదైన సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తాను.. లేదా మీరు మీ పై ఆఫీసర్ దృష్టికి తీసుకువెళ్లి తే..వారు నాకు తెలియజెస్తే ఆసమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా తప్పు చేస్తే... చర్యలు మాత్రం చాలా సీరియస్ గా ఉంటాదన్నారు. ప్రతి ఒక్క సిబ్బంది క్రమశిక్షణతో మెలగాలన్నారు. ఎవరైనా తప్పుడు పనులు చేస్తుంటే పోలీసు ఉద్యోగం వదలిపెట్టాలన్నారు. పోలీసు ఉద్యోగం లో ఉండి తప్పు చేస్తే.. మాత్రం ఎంతటి వారైనా వదిలే ప్రసక్తి లేదని హెచ్చరించారు.





## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**కుప్పం నియోజకవర్గం :**
1. కుప్పం, 2.గుడిపల్లి, 3.రామకుప్పం.

**పలమనేరు నియోజకవర్గం :**
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

| | |
|---|---|
| కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232 | ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116 |



## వేరుశనగ విత్తనాల పంపిణీ

**చిత్తూరు, మేజర్‌న్యూస్:** కుప్పం మండలం చెక్కునత్తం పంచాయతీ రైతు సేవా కేంద్రంలో రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి చేతుల మీదగా వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సంక్షేమం కొరకు ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా రైతులకు సబ్సిడీపై వేరుశనగ విత్తనాలను పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గంలోని చెక్కునత్తం పంచాయితీలో రైతులకు వేరుశనగ విత్తనాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, క్లస్టర్ ఇంచార్జి మహేంద్ర బాబు, మండలం రైతు అధ్యక్షులు రాజా, పంచాయతీ రైతు అధ్యక్షులు రమేష్, సీనియర్ నాయకులు తిమ్మప్ప, పార్టీ అధ్యక్షులు బీరప్ప, మునిరత్నం, బూత్ ఇంచార్జి లు రామప్ప, బాలు, వెంకటాచలం, మాదేశ్, ఎంపీపీ పాఠశాల చైర్మన్ చంద్రబాబు, అగ్రికల్చర్ అసిస్టెంట్ జయసుధ తదితరులు పాల్గొన్నారు.

## మహాభారత హరికథ నిర్వహించే భవనానికి భూమిపూజ



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో వెలసిన ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయం ఆవరణంలో మహాభారత మధ్యాహ్నం నిర్వహించే హరికథ భవన నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ నిర్వహించారు, ఈ భవన నిర్మాణానికి అరుణ్ కుమార్ లత దంపతులు రెండు లక్షల రూపాయలు వారి కుటుంబ సభ్యులు ఆలయ కమిటీకి అందజేశారు ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు, రాహుకాలం పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రవి యాదవ్, కార్యదర్శి గౌతమ్ రాజు, ఉపాధ్యక్షులు రవి రెడ్డి, కోశాధికారి లక్ష్మీపతి, సహాయ కార్యదర్శి సాయి కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంకాల పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ డైట్ సమీపంలో వెలసిన అంకాల పరమేశ్వరి ఆలయంలో ఉదయం ఆలయంలో అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు మహిళలు అర్చకులు జగదీష్ పాల్గొన్నారు.

## హెచ్బి స్టోర్ ప్రారంభంలో దేవస్థానం మాజీ చైర్మన్



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం పానగల్ కరిమేటి మహాదేవ్ హెచ్ బి స్టోర్ ప్రారంభోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం వైయస్సార్సీపి యువజన సంఘం అధ్యక్షుడు శ్రీవారి సురేష్, దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు సాధనమున్న రాయల్, కొల్లూరు హరినాథ్ నాయుడు, సూరి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో ఫ్యామిలీ డాబా ప్రారంభం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పిచ్చాటూరు రోడ్డు మాజీ కౌన్సిలర్ చిర్రి నాగేశ్వరరావు కుష్విక ఫ్యామిలీ డాబా. రెస్టారెంట్ ప్రారంభోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఉత్తరాది శరవణ కుమార్, కొల్లూరు హరినాథ్ నాయుడు, రవి, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



# గత సర్వసభ్య సమావేశంలో సమస్యలు ఎందుకు పరిష్కరించలేదు

### - అధికారులపై మండిపడ్డ ఎంపీపీ లతా బాలాజీ




**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మొదట ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో 30 లక్షలతో ఎంపీపీ భవనం, సమావేశ మందిరం, మరుగుదొడ్ల నిర్మాణం, ఎంపీడీవో కార్యాలయం ఆధునికరించడం వీటిని ఎంపీపీ లతా బాలాజీ సర్పంచులు ఎంపీటీసీలు కలిసి ప్రారంభించారు,90 రోజులు ఒకసారి మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుంది. గౌరవ ప్రజా ప్రతినిధులు ఎంపీటీసీలు సర్పంచులు వారి వారి గ్రామాల్లో సమస్యలు మండల సర్వసభ్య సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లిన ఎందుకు మండల స్థాయి అధికారులు పరిష్కరించ లేదు అధికారులపై ఎంపీపీ లతా బాలాజీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్వేటినగరం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఆవరణలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ లతా బాలాజీ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత సమావేశంలో వచ్చిన సమస్యలు ఎందుకు పరిష్కరించలేదు, మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్న ఎందుకు ఎంపీపీకి చెప్పడం లేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత రెండు నెల క్రితం వివిధ కార్పొరేషన్ సంబంధించి లోన్లు దరఖాస్తు చేసుకున్నారని అర్హులకు గుర్తించి వారికి రెండున్నర నెల కావస్తున్న ఇంతవరకు లబ్ధిదారులకు బ్యాంక్ అధికారులు ఎందుకు రుణం ఇవ్వలేదని వెంటనే సమాధానం ఇవ్వాలన్నారు. లోన్లకు సంబంధించి వారంలోపు లబ్ధిదారులకు రుణం ఇవ్వకపోతే బ్యాంకు ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపడతామని ఆమె తెలిపారు. అధికారులు గ్రామాల్లో పర్యటించి సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. సూపర్ సిక్స్ లో 50 సంవత్సరాలు కలిగిన వారందరికీ పింఛన్ మంజూరు చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ ఇంతవరకు అమ్ములు కావడం లేదని వెంటనే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో వచ్చిన సమస్యలన్నిటిని తిరిగి మండల సర్వసభ్య సమావేశంలో పరిష్కరించకపోతే సమావేశాన్ని నిలుపుదల చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రమౌళి, డిప్యూటీ తాసిల్దార్ త్యాగరాజు, ఈవోపీఆర్డి నాగరత్నమ్మ మండల ఉపాధ్యక్షులు కార్తీక్ రెడ్డి, మణెమ్మ, మండల కోఆప్షన్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, ఎంపీటీసీలు సర్పంచులు మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాస్ కె.వి.కె ఆద్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం పాల్గొన్న ప్రభుత్వ విప్



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** రాస్ కె.వి.కె ఆద్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం శుక్రవారం కార్వేటి నగరం మండలం లోని ఆర్కే విబిపేట, అన్నురు, యన్. ఆర్ కండ్రిగ గ్రామాల్లో నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో అన్నూర్ గ్రామం నిర్వహించారు. గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు మరియు ప్రభుత్వం విప్ డాక్టర్ వి. యం థామస్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన శాసనసభ్యులు మాట్లాడుతూ రైతులందరూ తప్పని సరిగా భూసార పరీక్షలు చేయించుకోవలని, పంట మార్పిడి మరియు మిశ్రమ పంట చేసి అధిక ఆదాయం పొందాలని సూచించారు. సమగ్ర వ్యవసాయం చేస్తూ సేంద్రియ వ్యవసాయం పై దృష్టి పెట్టలని రైతులను సూచించారు.కూలీల సమస్య అధిక మించడం కోసం యాంత్రీకరణ పై దృష్టి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాస్ కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ డాక్టర్.శ్రీనివాసులు, ఐసీ.ఏ.ఆర్ సీనియర్ శాస్త్రవేత్త భరత్ కుమార్ మరియు డి ఆర్ సి ఏ.డి.ఏ నాగ పద్మిని,వ్యవసాయ శాఖ అధికారిని హేమలత, పశువైద్యాధికారి అసిస్టెంట్ డైరెక్టర్ డా.వాసు, పశు వైద్య శాస్త్రవేత్త డి.అనూష, గ్రామ సహాయక వ్యవసాయ అధికారులు మరియు సర్పంచ్ పాల్గొని రైతులకు, రైతు మహిళలకు రానున్న ఖరీఫ్‌లో సాగు చేసే పంటలలో అధిక దిగుబడినిచ్చే రకాలు, ప్రధాన పంటలలో చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతులు, భూసార పరీక్ష ప్రాముఖ్యత మరియు భూసార పరీక్ష పత్ర వినియోగం, వ్యవసాయ అనుబంద రంగాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వ్యవసాయ అనుబంధ రంగాలైన కోళ్ళ పెంపకం, గొర్రెల పెంపకం, పశుపోషణ , యాజమాన్యం, వ్యవసాయంలో డ్రోన్ ల వినియోగం మొదలైన అంశాల గురించి అవగాహన కల్పించి, రైతు శాస్త్రవేత్తల చర్చా కార్యక్రమం నిర్వహించటం జరిగిందని రాస్ కెవికె ప్రధాన శాస్త్రవేత్త హెడ్ డా. శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి శాఖ వారు వారి శాఖలోని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో మాల కార్పొరేషన్ డైరెక్టర్ యుగంధర్ , చిత్తూరు పార్లమెంట్ రైతు అధ్యక్షులు నాగేశ్వర్ రాజు,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంగాలరాయిలు యాదవ్, రాష్ట్ర రైతు కార్యవర్గ కార్యదర్శి మాదిరాజు జనార్ధన్ రాజు, కృష్ణాపురం జలాశయం అధ్యక్షులు ముని కృష్ణయ్య అన్నామలై ఎస్సీ సెల్ నాయకున్నల దామోదరన్,మాజి సింగిల్ విండో ప్రెసిడెంట్ రాంబాబు రెడ్డి, తాసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో చంద్రమౌళి, మరియు ఇతర నాయకులు వ్యవసాయ అనుబంధ అధికారులు కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది.

## మధ్యాహ్నభోజనం చేసేవారికి ఒక్క రోజు శిక్షణ



**బంగారుపాలెం మేజర్ న్యూస్:** మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్నం భోజనం చేసేవారికి శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల, బంగారుపాళ్యం నందు వృత్యంతర శిక్షణ జరిగింది. పాఠశాలలో పనిచేయు అందరూ వంట చేయు సిబ్బంది హాజరై తక్కువ ఖర్చుతో రుచికరమైన పౌష్టికాహారం ఎలా చేయాలి, పరిసరాల శుభ్రత గురించి ఎంత మంది పిల్లలకు ఎంత ఎంత కూరగాయలు , పప్పు, నూనె, బియ్యం ఉపయోగించాలో రిసోర్సు పర్సన్స్ మరియు ఉపాధ్యాయులు ద్వారా శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండలం లోని అన్ని ఉన్నత పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో ట్రైనింగ్‌ని చక్కగా నిర్వహించినారు. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ ధికారులు పి. నాగేశ్వర రావు, యస్ రమేష్ బాబు, ట్రైనింగ్‌ని పర్యవేక్షించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖాధికారి వారి కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## సోషల్ మీడియా మండల అధ్యక్షుడుకి జన్మదిన శుభాకాంక్షలు

**బంగారుపాలెం, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పూతలపట్టు నియోజకవర్గం యదమురి సోషల్ మీడియా మండల అధ్యక్షుడు గజేంద్ర యాదవ్ జన్మదిన సందర్భంగా ఆయనకుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే, వైకాపా సమన్వయకర్త డాక్టర్ సునీల్ కుమార్. ఈ కార్యక్రమంలో యాదమరి మాజీ జడ్పిటిసి మనోహర్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి, బంగారుపాలెం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు, బంగారుపాలెం సోషల్ మీడియా అధ్యక్షులు శైలేష్, జంబు వారి పల్లి యువ నాయకులు సోము చిన్న రవి పాల్గొన్నారు.

